# మోసాల కాలంలో... నిజాలు మాట్లాడటమే విప్లవం

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నారు.. పోతున్నారు. జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెపకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెపకంటున్నాడని ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇపడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2,500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్దాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7 వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా కాదా, ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు.

అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు

## లోక్ భవన్‌లో ఉగాది వేడుకలు

తెలంగాణ లోక్ భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు, లోక్ భవన్ పరివార్ సభ్యులకు, కళాకారులకు పేరు పేరున నా హృదయపూర్వక నమస్కారములు అని అన్నారు. మీ అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40 వ సంవత్సరం పరాభవ అంటే, మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజరు విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడు నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉందని శ్రీధర్‌బాబు అన్నారు.

## డ్రగ్స్ టెస్ట్‌కు రేవంత్ ఓకే

**మొదటి పేజీ తరువాయి...**

వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ-ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## పాకిస్తాన్ పాపానికి నాలుగు వందల మంది బలి

**మొదటి పేజీ తరువాయి...**

దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, పాక సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాకిస్తాన్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఇంటి ఆడబిడ్డకు గౌరవం ఇవ్వనోళ్లు....

# చేసిన పాపాలను మరచి మాట్లాడొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అపలకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రోహిత్ రెడ్డికి బిఆర్ఎస్ షోకాజ్ నోటీసులు

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. 'డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి. అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు' నోటీసుల్లో పేర్కొంది. ఈ వ్యవహారం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పేరుతో నోటీసులు జారీ అయ్యాయి. ఈ అంశంపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ ఆదేశించింది. గడువులోపు సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకుంటామని పార్టీ అధిష్ఠానం హెచ్చరించింది. ఇకపోతే పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరిం చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినియోగించారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో సిట్ విచారణ

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబారు లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు వారికి మీకు ఉన్నా లింకులు, దుబారు లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

## పోలీసుల అనాగరిక చర్యలపై డిజిపికి బిజెపి ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసులు నిందితులకు అనుకూలంగా బలహీనమైన సెక్షన్లతో కేసు నమోదు చేయడాన్ని ఖండించారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో స్థానిక పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించడంపై నిరసన వ్యక్తం చేశారు. బాధితులపైనే కేసులు పెట్టడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనమని మండిపడ్డారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడి పట్ల డీఎస్పీ అనాగరికంగా వ్యవహరించిన తీరును ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పనిచేస్తూ, ప్రతిపక్ష బిజెపి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డీజీపీ ని బిజెపి బృందం డిమాండ్ చేసింది. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయశ్రీ , కళ్యాణ్ నాయక్ , రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ , సీనియర్ నాయకులు మారుతీ కిరణ్ , రామకృష్ణ, న్యాయవాది ఆంథోనీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దత్తత తీసుకున్నా మూడు నెలల సెలవులు ఇవ్వాల్సిందే

ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకు రావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని, ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ఈ రకంగా రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ లో రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6 వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారు. ఇపడు అదే ప్రభుత్వం 10 శాతం మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది' అని ఆరోపించారు.ఈ టెండర్లకు సీఓటీ అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఢిల్లీలో ఖర్గేతో సమావేశమైన రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. నేరుగా ఏఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన్'లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే, జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. భేటీలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఇకపోతే తాజా రాజకీయాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో జరిగే ఎన్నికలపైనా చర్చించారని తెలుస్తోంది. తెలంగాణ నుంచి కూడా పలువురు నేతలు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఇందులో సిఎం రేవంత్ కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు కేసి వేణుగోపాల్‌కి వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి నేతలు నేరాలు చేయొచ్చా..!

**మొదటి పేజీ తరువాయి...**

పంచాయితీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. మహిళలతో అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీదా నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీదా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా.. నో యాక్షన్' అంటూ వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. 'ఆదినారాయణ రెడ్డి కొడుకు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే నో యాక్షన్. ఇలాంటి వాటికి వత్తాసు పలికే భావన సీఎం చంద్రబాబుకు ఉంది కాబట్టే.. ఇలాంటివి జరుగుతున్నాయి. తన కొడుకు స్విమ్మింగ్ పూల్స్ వద్ద తాగుతూ, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్‌లు చూస్తే నో యాక్షన్. తన బావమరిది అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలని అని బహిరంగంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నపడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. లాగి చెంపకేసి ఒక్కటి పీకాల్సింది పోయి చేసిందేమిటన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ పార్టీలో ఉన్నడో తెలియనోడితో ... కలిసి పని చేయాలంట

తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపింఏందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజరును ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజరు కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజరు ఏ పార్టీలో ఉన్నారు, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజరు కారణం అవుతారు. సంజయ్ ను ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజరుది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా. అలా అయితే కాంగ్రెస్ లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజరు బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని, కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజరు ఎవరు అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం కాదా అని తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు ఏ పార్టీలో ఉన్నారు. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజరు కాదా. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజరు. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన ఛైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌళిక సదుపాయాలు అభివృద్ధిలో లేవా. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్ధంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా, కానీ ఉండే పరిస్థితులు లేకపోతే ఏమి చేస్తాం అన్నారు.

ప్రజా దివాస్
బుధవారం 18, మార్చి 2026

# మాట ఇచ్చి మడమతిప్పని నాయకుడు విజయ రమణారావు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 17 (వెలుగు నిఘా)** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఎలక్షన్ టైంలో సీసీ రోడ్డు వేపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎన్ జి ఆర్ ఎస్ నిధుల ద్వారా 8లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది వారి ఆదేశాల మేరకు మంగళవారం పందిల్ల గ్రామంలోని వడ్డెర కాలనీ ద్వారా సిసి రోడ్డు అలాగే కల్వర్టు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని ప్రజల కోసం ఎన్నో కొత్త పథకాలు అందిస్తున్నదని ప్రజల చెంతకే పరిపాలన ఆయన



విధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న ఉన్నాడని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య,సర్పంచ్ మిట్టపల్లి కొమురయ్య, శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్,ఉప సర్పంచ్ దర్మల రవి, మాజీ సర్పంచ్లు పొన్నమనేని దేవేందర్ రావు మాదాసి సతీష్ , అటికం శంకర్ గౌడ్ ,మాజీ ఎంపిటిసిలు రావి సదానందం, ధూపం సంపత్, కార్యదర్శి మహేందర్, వార్డు సభ్యులు ఇల్లందుల శంకర్, చిలుముల స్వరూప, కొత్తగట్టు కళ్యాణి మధు, పోతరవేన లక్ష్మి, తాండ్ర రమేష్, కందుల మల్లేష్, కందుల మల్లేశ్వరి, నాయకులు ఇల్లందుల రమేష్ గౌడ్, ఎండి మునీర్, పోతరవేన శంకర్, ( హమాలి ),మహేందర్, కందుల స్వామి, భాస్కర్,అక్బర్, వెంకటస్వామి, సదానందం, గ్రామ ప్రజలు, యువకులు, హమాలీ సంఘం సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- వేములవాడ పొడి వనరుల సేకరణ కేంద్రంలో నూతన యంత్రాల ప్రారంభం**

**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 17**ప్రజల సహకారంతోనే పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని, పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములవాడ మండలం తెట్టెకుంట శివారులో వేములవాడ మున్సిపాలిటీకి సంబంధించిన పొడి వనరుల సేకరణ కేంద్రంలో నూతనంగా సమకూర్చిన యంత్రాలను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీ నుంచి మున్సిపాలిటీలు, గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణాల్లో చెత్త సేకరణ, చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేసేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వేములవాడ మున్సిపాలిటీకి సంబంధించి ఇప్పటికే పొడి వనరుల సేకరణ కేంద్రం ఉండగా, ఇప్పుడు ఆ కేంద్రంలో ఏజెన్సీ ద్వారా నూతనంగా సమకూర్చిన యంత్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మున్సిపాలిటీ వాహనాల ద్వారా ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పొడి చెత్తను ఈ కేంద్రానికి తీసుకువచ్చి యంత్రాల సహాయంతో ప్రాసెస్ చేసి కంపోస్ట్ తయారు చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల చెత్త నిర్వహణ సక్రమంగా జరిగి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని వివరించారు.ప్రజలు తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల్లో కూడా తడి చెత్త,




పొడి చెత్తను వేర్వేరు కంపార్ట్‌మెంట్లలో సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్తను వేరు చేయడం వల్ల రీసైక్లింగ్ ప్రక్రియ సులభమవుతుందని, తడి చెత్త, పొడి చెత్త కలిసిపోవడం వల్ల డంపింగ్ యార్డుల్లో సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని తెలిపారు.ఈ డీఆర్‌సీసీ కేంద్రంలో ఒక బేలింగ్ మెషిన్, ఒక వెయిమెంట్ మెషిన్ ఏర్పాటు చేయగా, ఈ కేంద్రం 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. అలాగే కంపోస్ట్ కేంద్రం కూడా 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు.

**కార్యక్రమంలో వార్డు సభ్యులు**
కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, తూమ్ మధు, ఎల్ల శ్రీనివాస్, తోట రాజు, కాషా శ్రీనివాస్, మూడపల్లి నీలమ్మ, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికుండగానే వృద్ధురాలును చంపేసిన అధికారులు...

**- పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువు...**
**- రికార్డుల్లో పేరు మాయం.. కొత్త దరఖాస్తుకు అడ్డంకులు...**
**- నేను బ్రతికే ఉన్న అయ్యా: వృద్ధురాలు ఆవేదన...**



**కోనరావుపేట మండలం ప్రజా దివాస్ మార్చి 17** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ అనే వృద్ధురాలి పరిస్థితి అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. బ్రతికుండగానే ఆమెను రికార్డుల్లో మరణించినట్లు నమోదు చేయడంతో గత మూడేళ్లుగా ఆమెకు రావాల్సిన పింఛన్ నిలిచిపోయింది.తన గోడును వెళ్లబోసుకుంటూ బాధితురాలు అధికారులకు పలు మార్లు మొరపెట్టుకున్న పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. అధికారులు రికార్డుల్లో చేసిన తప్పిదం కారణంగా ఇప్పుడు కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుందామన్నా సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ రికార్డుల్లో అసలు ఈమె పేరే కనిపించడం లేదని, దీంతో కొత్త అప్లికేషన్ పెట్టుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.భర్త చనిపోయి చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న వృద్ధురాలిని, ప్రభుత్వ రికార్డుల సాకుతో ఇబ్బందులకు గురిచేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రికార్డులను సరి చేసి బాధితురాలిని ఆదుకోవాలని కోరుతున్నారు.

**నేను బ్రతికే ఉన్నాను.. కళ్ళు తెరిచి చూడండి!"**
నేను మీ కళ్లముందే తిరుగుతున్నాను కదా.. ఇంకెలా నిరూపించుకోవాలి? అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లుగా రికార్డుల్లో ఎలా నమోదు చేశారో అధికారులకే ఎరుక. కలెక్టర్ గారు మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని గ్రామస్తులు మరియు మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

# 3 విడుతలలో రైతు భరోసా నిధులు జమ

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

### మార్చి 25 వరకు కొత్త పట్టాదారులు బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలి



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 17 (వెలుగు నిఘా)**
యాసంగి 2026 సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను మూడు విడుతలలో విడుదల చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 22న సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ నూనె ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాసంగి సీజన్ 2026 రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని, మన జిల్లాకు సంబంధించి 1,51,300 మంది రైతుల ఖాతాలలో 162 కోట్ల 52 లక్షల రూపాయలు మూడు దఫాలుగా విడుదల ఏప్రిల్ నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు.ఫిబ్రవరి 28 నాటికి జారి అయిన పట్టాదారు పాస్ పుస్తకాల కు సంబంధించిన రైతులకు రైతు భరోసా చెల్లించడం జరుగుతుందని, నూతనంగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా నిధుల కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని, ఇతర వివరాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన



**ఖమ్మం ప్రతినిధి మార్చి 17 ( వెలుగు నిఘా )** కూసుమంచిలోని కూసుమంచి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ లోని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి శరత్ బాబు, ఆలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ, కూసుమంచి డివిజన్ టెక్నికల్ ఏవో అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు ఘనజీవామృతం ద్రవజీవామృతం నీమాస్త్రం దశపర్ణిక వంటి కషాయాలను ఎలా తయారు చేయాలో వివరించడం జరిగింది. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయం కిట్లను అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబా, పాలపాటి ప్రియాంక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల వినియోగం ఆయిల్ ఫామ్ పై అవగాహన



**ముస్తాబాద్ మార్చ్ 17 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఈ రోజు ఆత్మ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో ఏ డి ఏ రామారావు రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం మరియు యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో కొత్త పద్ధతులు అవలంబించడం ద్వారా ఖర్చులుతగ్గించకోవడం మరియు మంచి దిగుబడులు సాధించుకోవడం గురించి వివరించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి కె.అనుష రైతులకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ మరియు సహజ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడే విధానం గురించి సూచనలు ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .రైతులకి మట్టి నమూనా సెకారించి నేల ఆరోగ్య కార్డులు సర్పంచి చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు రైతులు వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు
ఈ సమావేశానికి ముస్తాబాద్ మండలానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు హజరయ్యారు.ముస్తాబాద్ మండలం అన్నీ క్లస్టర్ల రాజులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు సందేహాలు అడిగి, నిపుణుల సూచనలు తీసుకొని వ్యవసాయంలో ఆధునిక మరియు సహజ పద్ధతులను అనుసరించేందుకు ఆసక్తి చూపించారు.

# నాది రోలెక్స్ కాదు.. పదివేల వాచ్: తప్పుడు ప్రచారాలపై ఆది శ్రీనివాస్ నిప్పులు

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 17** కేటీఆర్ అండతోనే ఫేక్ అకౌంట్ల దుష్ప్రచారం.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆగ్రహందుబాయ్ కేంద్రంగా కుట్రలు.. విషప్రచారం చేస్తే సహించేది లేదు: ఆది శ్రీనివాస్ హెచ్చరికబీసీ నేత ఎదగడం ఇష్టం లేకే వ్యక్తిత్వ దుష్ప్రచారం.. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తానన్న ఎమ్మెల్యేతనపై సోషల్ మీడియాలో జరుగుతున్న వాచ్ వివాదంపై వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు బీఆర్ఎస్ అనుబంధ ఫేక్ అకౌంట్లు చేస్తున్న "రోలెక్స్ వాచ్" దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. తాను ధరించినది రోలెక్స్ వాచ్ కాదని, అది మైఖేల్ కోర్స్ బ్రాండ్‌కు చెందిన సాధారణ వాచ్ అని ఆయన స్పష్టం చేశారు.గల్ఫ్ నుంచి వచ్చిన ఒక స్నేహితుడు బహుమతిగా ఇచ్చిన ఈ వాచ్ ధర సుమారు ?10,000 నుండి ?20,000 మధ్యలో ఉంటుందని, కానీ దీన్ని కావాలనే ?97 లక్షల విలువైన రోలెక్స్ వాచ్‌గా చూపిస్తూ అబద్ధాలను వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. దుబాయ్ కేంద్రంగా ఫేక్ అకౌంట్లు సృష్టించి, డిఐజి టీవీ (ఌ×+ ౧ం) వంటి వేదికల ద్వారా ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.ఒక సామాన్య బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా తాను కష్టపడి ఎదిగి అసెంబ్లీకి చేరడం కొందరికి జీర్ణం కావడం




లేదని, అందుకే ఇటువంటి నీచమైన ప్రచారాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తీసిన ఫోటోలను తప్పుగా వాడుకోవడం సభా నియమాలకు విరుద్ధమని, ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తానని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి నిరాధార ఆరోపణలు ఆపాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# వేములవాడలో పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్టు



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 17**తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పారిశుద్ధ్య కార్మికులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. శాంతియుత నిరసనకు వెళ్తున్న తమను అడ్డుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీతాలు పెంచి, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మల్కపేట సర్పంచ్ చొరవ: ఎండిపోతున్న పంటలకు అందిన నీరు

**- రిజర్వాయర్ పక్కనే ఉన్నా తీరని దప్పిక.. రంగంలోకి దిగిన సర్పంచ్ దేవరాజు**

**- ఇరిగేషన్ అధికారులతో చర్చించి పంట పొలాలకు నీటి విడుదల**

**కోనరావుపేట మండలం ప్రజా దివాస్ మార్చి 17** కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను చూసి ఆవేదనలో ఉన్న రైతులకు మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు అండగా నిలిచారు. మల్కపేట రిజర్వాయర్‌కు అతి సమీపంలో పొలాలు ఉన్నప్పటికీ, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దారుణ పరిస్థితిని రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. రిజర్వాయర్ పక్కనే ఉండి కూడా పంటలు చేతికి రాకుండా పోతున్నాయని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.రైతుల విజ్ఞప్తిపై సర్పంచ్ దేవరాజు తక్షణమే స్పందించారు. జిల్లా ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితిని



వివరించారు. కాలువ ద్వారా నీటిని అందించి పంటలను కాపాడాలని కోరడంతో అధికారులు సానుకూలంగా స్పందించారు. హుటాహుటిన కాలువ పక్కన ఉన్న ఒర్రె ద్వారా రిజర్వాయర్ కింద ఉన్న పొలాలకు నీటిని విడుదల చేయించారు. సకాలంలో నీరు అందడంతో ఎండిపోతున్న పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పరిష్కరించిన సర్పంచ్ బోయిని దేవరాజుకు గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 25వ వార్డులో పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్: క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పర్యవేక్షణ

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో పట్టణ రూపురేఖలు మారుస్తాం: పుల్కం రాజు**

**వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: మురికి కాల్వల పూడికతీత పనుల పరిశీలన**

**వార్డు ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత: పారిశుద్ధ్య పనుల పరిశీలనలో కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ**



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 17** వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణతో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించారు. వార్డులోని మురికి కాల్వలను శుభ్రం చేసే పనులను పరిశీలించి, కార్మికులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఎక్కడా మురుగు నీరు నిలవకుండా, దోమల వ్యాప్తి జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.అనంతరం స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సహకారంతో 25వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వార్డులోని ప్రతి వీధిలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడటమే తమ ప్రాధాన్యత అని, మురుగు కాల్వల పూడికతీత పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రజాపాలనలో భాగంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విశిష్టతను గమనిస్తే, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, క్షేత్రస్థాయి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ ప్రణాళికను రూపొందించింది. వేములవాడ పట్టణం ఈ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని చైర్మన్ ఆకాంక్షించారు.

## నేను పార్టీ వీడతానని సంజయ్‌కు చెప్పానా?..

# మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టాడు!

**జగిత్యాల జిల్లా/ ప్రజాదివాస్ మార్చి 17** తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు.'నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు అభివృద్ధిలో లేవా?. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్దంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని




పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా. కానీ ఉండే పరిస్థితులు తేకపోతే ఏమి చేస్తాం. ఇంట్లో వుడుము వస్తే ఇల్లు ఇడిచి పెడతాం.. అలాగే సంజయ్ ఉడుము లాగా వచ్చి కాంగ్రేస్లో చేరాడు. ప్రజలు ఎవరికి ఏ బాధ్యత ఇస్తే అది నిర్వర్తించాలి. ప్రజలు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించకుండా ఉంటే వారు ఆ పదవికి అనర్హుడు' అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.'నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడుతున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**- గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**సిరిసిల్ల, మార్చి - 17 ప్రజా దివాస్** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమాఖ్య, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకునేలా సహకారం అందించాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఈ నెల ఆఖరున మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. వడ్రంగి, ప్లంబర్, మేస్త్రి ఇతర ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన బడ్జెట్ లోనే ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, ఆయా మండలాల్లో గుడిసె ల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించాలని, వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. హౌసింగ్, మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల




నిర్మాణ విషయమై జడ్పీ డిప్యూటీ సీఈవో, హౌసింగ్. ఇతర అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని భవనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకు నేలా వసతులు కల్పించిన తర్వాత ప్రారంభించాలని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, హౌసింగ్ డీఈ సాజిద్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చందుర్తి మండల ప్రత్యేక అధికారి, పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు